[illegible]

[illegible]

శ్రీనివాస M.A BE·d

ఆర్.ఒ.సి. నెం. 1237/15　　　　19/11/2015

ఓ.ఎ. నెం. 36/2015

రాయల హనుమంతరావు
S/o చల్లమయ్య

విషయము :- G+1 భవన నిర్మాణమునకు అనుమతి

రిఫరెన్స్ :- రాయల హనుమంతరావు S/o చల్లమయ్య

అప్లికేషన్ 17/11/2015 తేదీగల అర్జీ

ఆర్డరు :

1965 సం॥ర ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని సెక్షన్ 212, 213ల క్రింద స్థలము ఆమోదము. కట్టుబడి అనుమతి శ్రీ / శ్రీమతి రాయల హనుమంతరావు S/o చల్లమయ్య గారికి ఈ దిగువ వివరింపబడిన షరతులతో నెం. బిల్డింగు / మొదటి అంతస్తు కట్టుకొనుటకు / పునర్నిర్మాణము చేయుటకు ఉత్తర్వులు ఇవ్వడమైనది.

1. కట్టడము ఇందు వెంట జతపరచిన ప్లానులో వివరింపబడిన కొలతల ప్రకారము సమతలమైన గట్టి నేల నుండి సరియైన పునాదితో కట్టవలెను.
2. ఇంటిలోని నేల బాగుగా గట్టిపరచిగాని, నాపరాళ్ళ పరచిగాని సమీపమునున్న వీధికి రోడ్ పైన మట్టమునకు 0.5 మీటర్ల ఎత్తు చేయవలెను.
3. 2 మీటర్ల ఎత్తుకు మించని ప్రహరి గోడ తప్ప కట్టడములోని ఏ భాగమైనను వీధి అంచునకు 1.5 మీటర్ల లోపుగాని లేక మీది అంచునకున్న బిల్డింగు లైనుకున్నూ మధ్య భాగములోగాని కట్టరాదు. గేటు తలుపు వీధిలోనికి పొచ్చుకొని తెరిచి ఉండరాదు. ప్రతి బిల్డింగునకు వీధి మధ్యభాగమునుండి 6.5 మీటర్లకు తక్కువగాని దూరం ఉండవలెను.
4. నివేశము యొక్క మొత్తము విస్తీర్ణములో మూడవ వంతు కంటె తక్కువగాని స్థలము ఖాళీగా ఆకాశమునకు అగుపడునట్లు వదిలి పెట్టవలెను. కట్టడము వెనుక పట్టు సదరు కట్టబడునకు చెందిన భాగాలో ఒకవైపు నుండి దానికి ఎదురుగా వున్న రెండవ వైపునకు 3 మీటర్ల వెడల్పు ఖాళీగా ఉంచవలెను.
5. ఇంటి ఎత్తు అడుగు నేల నుండి దూలము క్రిందవరకు 2.5 మీ॥ పై ఎత్తుకు తక్కువగా ఉండకూడదు.
6. గోడలకు తేమ ఎక్కకుండా చేయుటకై ఇంటినేల మట్టముపై 1/2 అడుగు పైన అన్ని గోడలకు నాపరాళ్ళ వరుస అడ్డముగా గోడ వెడల్పున ఉండవలెను లేక సిమెంటు మలామా చేయించవలెను.
7. నివాసయోగ్యమగు ప్రతి గది యొక్క (వెలుపలి గాలి తగులునట్టి ద్వారము యొక్కయు కప్పు గవాక్షములు గాని) ఇతర కిటికీల యొక్కయు మొత్తం విస్తీర్ణము అడుగు నేల విస్తీర్ణములో నవ వంతునకు తక్కువ ఉండరాదు.
8. నివాసయోగ్యమగు ప్రతి గదియొక్క లోపలి విస్తీర్ణము 9 చ॥మీ లకు తక్కువ ఉండరాదు.
9. వంట, స్నానము చేయు గదులతో సరియైన పొగ గొట్టములు ఏర్పాటు చేయవలెను.
10. డాబా ఇంటి యొక్క కప్పుభాగము [illegible] సున్నముతో [illegible] పెట్టి [illegible] సున్నముతో [illegible]